"విద్యలవాడ"గా ప్రసిద్ధికెక్కిన విజయవాడ నగరంలో "సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్"వారిచే 12-08-1975న సిద్ధార్థ కాలేజ్ ప్రారంభించబడినది. ఈ కళాశాలను 04-03-1983న అప్పటి ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ నందమూరి తారక రామారావు గారు సిద్ధార్థ కాలేజికి "పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ జూనియర్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్"గా నామకరణం చేశారు. ఇది విజయవాడ మొగల్రాజపురం, సిద్ధార్థ్ నగర్‌లో నెలకొల్పబడినది. ఈ కళాశాల రాజభవంతి వంటి బృహత్తర నిర్మాణాలతో ప్రశాంత వాతావరణంలో నిర్మించబడినది. విద్యార్థులకు మంచి నడవడిక కలిగిన నవయువకులుగా తీర్చిదిద్దుట మా కళాశాల లక్ష్యం.

## సిద్ధార్థ కళాశాల



పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాల విజయ సోపానానికది 'యాగశాల' నాలుగున్నర దశాబ్దాల క్రితం విద్యా సంస్థను స్థాపించి పచ్చని చెట్లు, విశాలమైన ప్రాంగణం, 'ఆత్మ దీపోభవ'తో స్వాగతం పలుకుతూ గురుకులాలను తలపించే మాదిరి వాగ్దేవి, బుద్ధుని విగ్రహాలను ప్రతిష్ఠించి జ్ఞానార్జనే విద్యాలక్ష్యంగా, ఉత్తమమైన విద్యాబోధనతో ఉదాత్త లక్ష్యాలను సాధిస్తూ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే, అత్యంత ప్రామాణికమైన విద్యనందించి విద్య, వినయము, క్రమశిక్షణ శీలములనే ప్రగతిపథ సోపానాలపై విద్యార్థులను నడిపిస్తూ గౌతమ బుద్ధుని అష్టాంగ మార్గాలను, అనుసరించి సత్యం, ధర్మం, అహింస సమదృష్టి స్వచ్ఛత, సదాలోచనలనే నైతిక విలువలను బోధిస్తూ సంగీత, సాహిత్య సాంఘిక సాంకేతిక వైద్యాది రంగాలలో విద్యా శిక్షణనందించి, నవ సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దుతూ, సమాజశ్రేయస్సు అభివృద్ధికి కృషి చేస్తున్న సిద్ధార్థ విద్యా సంస్థలకివే మా శతకోటి వందనాలు.



## వివిధ రకాల అభ్యసన కోర్సులు :

**పార్టు - 1 :** ఇంగ్లీష్

**పార్టు - 2 :** తెలుగు, హిందీ, సంస్కృతం

**పార్టు - 3 :** M.P.C. మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ (ఇంగీష్ మీడియం)
C.E.C. కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్ (ఇంగీష్ మీడియం)
M.E.C. మ్యాథమేటిక్స్, ఎకనామిక్స్, కామర్స్ (ఇంగీష్ మీడియం)

**గమనిక:** పై గ్రూపుల విభాగములలో మార్పుటకు గాని రద్దు చేయుటకు గాని ప్రిన్సిపాల్ గారికి సర్వ హక్కులు కలవు. విద్యార్థులను ఒక గ్రూపు నుంచి మరొక గ్రూపుకు మార్పు అధికారము కూడా ప్రిన్సిపాల్ గారికి కలదు.

## కోర్సులలో ప్రవేశానికి అర్హతలు :

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారిచే గుర్తించబడిన S.S.C (10వ తరగతి) లేదా తత్సమానమైన పరీక్షల యందు ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరుటకు అర్హులు.

ఇంగ్లీష్ మీడియం కోర్సులలో ప్రవేశానికి (10వ తరగతి) తెలుగు మీడియం విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ నందు కనీస అర్హత 40% మార్కులు కలిగి ఉండాలి లేదా ఇంగ్లీష్ మీడియం పరీక్షలలో ఉత్తీర్ణులై ఉండాలి.

## దరఖాస్తు చేయు విధానం :

- నిర్దేశింపబడిన దరఖాస్తు ఫారములు కళాశాల ఆఫీసులో 100 రూపాయలు చెల్లించి వ్యక్తిగతంగా తీసుకుని దరఖాస్తు చేయాలి.
- అప్లికేషన్ ఫారంను నిర్దేశింపబడిన వ్యక్తి మాత్రమే ఉపయోగించాలి. మరొకరు దానిని ఉపయోగించకూడదు.
- ప్రతి గ్రూపునకు ప్రత్యేక దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు ఫారంను విద్యార్థి, స్వదస్తూరితో పూర్తి చేయాలి. దరఖాస్తు ఫారం నందు యదార్థము కాని విషయములకు పూర్తి బాధ్యత విద్యార్థి వహించ వలసి ఉంటుంది.
- దరఖాస్తు నందు అడిగిన అన్ని విషయములను సక్రమంగా పూర్తి చేయాలి. అసంపూర్తి దరఖాస్తులను అంగీకరించుట జరగదు.

## కళాశాల సదుపాయములు



కెమిస్ట్రీ లేబ్



ఫిజిక్స్ లేబ్



స్టడీ అవర్స్



విశాలమైన క్రీడా ప్రాంగణం



లైబ్రరీ



ఇండోర్ జిమ్



ఇడ్ సెట్ క్లాసులు



తల్లిదండ్రుల సమావేశం

కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులలో విలువలతో కూడిన క్రమశిక్షణను పెంపొందిస్తూ అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం నిరంతర కృషి, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మెరుగైన విద్యాబోధన ద్వారా ప్రతి సంవత్సరం మంచి ఫలితాలను సాధిస్తున్నాము.

మీ పిల్లల యొక్క పురోగతికి ప్రతి సెక్షన్‌లో Care Taker System ను అమలు చేస్తున్నాము. ప్రతి 45 మంది విద్యార్థులకు ఒక అద్యాపకుడిని నియమించి ఆ విద్యార్థి యొక్క పూర్తి బాధ్యత ఆ టీచర్ పర్యవేక్షణలో ఉండేటట్లు తీసుకోవడం జరుగుతుంది. వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థుల పురోగతి. నిరంతర ప్రగతి శీల పరీక్షల ఏర్పాటు చేయుట మా ప్రత్యేకత.

- **గ్రంథాలయం :** కళాశాలలో గ్రంథాలయము విద్యార్థులకు, ఉపన్యాసకులకు ఎంతో ఉపయుక్తమైనది. గ్రంథాలయంలో అన్ని భాషలకు సంబంధించిన పత్రికలు కలవు. పోటీలలో పాల్గొనే విద్యార్థుల కోసం జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, ప్రముఖుల రచనలు మొ॥ ఏర్పాటు చేయడమైనది.
- **త్రాగు నీరు :** కోవిడ్ నిబంధనలు అనుసరించి స్వచ్ఛమైన R.O. Water అందుబాటు చేయడమైనది.
- **క్యాంటీన్:** పరిశుభ్రతతో కూడిన రుచికరమైన అల్పాహార సదుపాయం కలదు.
- **క్రమశిక్షణ :** అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు యూనిఫారం ID Card తో సమయానికి కళాశాలకు హాజరు అయ్యేలా చర్యలు.
- **తల్లిదండ్రుల సమావేశం :** విద్యార్థుల ప్రగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం కొరకు ప్రతి సంవత్సరం మూడు లేక నాలుగు సార్లు ప్రిన్సిపాల్ గారి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించబడుతున్నది.
- **మేనేజ్‌మెంట్ వారి స్కాలర్‌షిప్ :** సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నందు ప్రతిభ చూపిన విద్యార్థులకు మేనేజ్‌మెంట్ ఉదార ఉపకార వేతనము అర్హత కలవారికి అందజేయబడును.

కళాశాల యాజమాన్యం వారు ప్రతిభ గల జూనియర్ మరియు సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు "సిద్ధార్థ ఫౌండేషన్ స్కాలర్‌షిప్" ఉపకార వేతనం మంజూరు చేయబడును.

ఉత్తమ విలువలతో కూడిన విద్యాసముపార్జన మా విద్యార్థి లక్ష్యం సూక్ష్మ పరిశీలన, క్రియాత్మక దృష్టితో విషయావగాహన మా నైజం / ఉద్దేశ్యం.